www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
శనివారం 6, డిసెంబర్ 2025
పేజీలు:4




## వావిలాల గ్రామ అభివృద్ధి దిశగా

# కొత్త ఆశ

- స్వతంత్ర అభ్యర్థిగా నాళ్ళం డాక్టర్ శిరీష మహేందర్ ముందుకు
- గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకొస్తున్న డాక్టర్ శిరీష మహేందర్డాక్టర్ శిరీష మహేందర్
- ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం డాక్టర్ శిరీష మహేందర్
- ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తా..
- డాక్టర్ శిరీష మహేందర్

**నేటి ఫోకస్ న్యూస్ మహబూబాబాద్ డిసెంబర్ 05:**

వావిలాల గ్రామ సర్పంచ్ ఎన్నికల సందర్భంగా ఈసారి గ్రామ రాజకీయం ప్రత్యేకంగా మారింది. పలు సంవత్సరాలుగా అభివృద్ధి దిశగా నడవలేకపోయిన సమస్యల్ని పరిష్కరించాలని సంకల్పించిన కొత్త తరపు నాయకత్వం గ్రామ ప్రజల ముందుకు వస్తోంది. అందులో ప్రధానంగా నిలుస్తున్న పేరు డాక్టర్ నాళ్ళం శిరీష మహేందర్. స్వతంత్ర అభ్యర్థిగా ఈ ఎన్నికలలో పోటీ చేస్తూ, ప్రజలకు సేవ చేయాలనే పక్కా సంకల్పంతో ఆమె ముందుకు మిగతా 2లో..





# సోలిపూర్‌ను కసితో అభివృద్ధి చేస్తా

- నాడు అడుగడుగునా అడ్డంకులు సృష్టించారు
- ప్రజలు గెలిపిస్తే సోలిపూర్‌కు మహర్దశ తెస్తాం
- సర్పంచ్ అభ్యర్థి తీనేటి సింధూజా రెడ్డి





పూర్తి కథనం 2లో..



# వావిలాల అభివృద్ధి దిశగా కొత్త ఆశ





(మొదటి పేజీ తరువాయి)

రావడం గ్రామ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

## గ్రామంతో అనుబంధం ప్రజల్లో ఆప్యాయత

"నేను మీ మధ్యే పెరిగిన బిడ్డని మీ ఇంటి అమ్మాయిని, మీ అక్కను, చెల్లిని" అని శిరీష చెప్పిన మాటల్లో గ్రామంతో ఉన్న అనుబంధం స్పష్టంగా కనిపిస్తుంది. విద్యావంతురాలిగా గ్రామ అభివృద్ధికి కావాల్సిన ప్రణాళికలు, అవసరాలు, సమస్యలు, పరిష్కారాలపై స్పష్టమైన అవగాహనతో ఈ ఎన్నికల్లో అడుగుపెడుతున్నానని ఆమె వివరిస్తున్నారు. గ్రామస్తులతో మమేకం కావడం, వారికి చెవిచ్చి సమస్యలు విని పరిష్కారం చూపాలనే ధృఢసంకల్పం ఆమె మాటల్లో కనిపిస్తోంది. గ్రామంలో ప్రతి ఇంటిని కుటుంబంలా భావించి పని చేస్తానని ఎన్నికల్లో ఇచ్చే హామీని ఆమె ఎంతో నిబద్ధతగా చెబుతున్నారు.

## అత్తయ్య నాళ్ళం వెంకటలక్ష్మి గారిపై భావోద్వేగం

ఈ ఎన్నికల ప్రచారంలో అత్యంత భావోద్వేగభరితమైన అంశం— శిరీష అత్తయ్య నాళ్ళం వెంకటలక్ష్మి కోరిక. సామాజిక సేవ పట్ల అంకితభావంతో, గ్రామాభివృద్ధి కోసమే అనేకసార్లు సర్పంచ్ ఎన్నికల్లో నిలబడ్డ వెంకటలక్ష్మి గారు ఎన్నో ప్రయత్నాలు చేసినా, గెలుపు దక్కలేదు. ప్రజలకు సేవ చేయాలనే ఆతృతతో ఆమె చేసిన కృషి గ్రామంలో అందరికీ తెలుసు.

శిరీష ఆ విషయం గుర్తుచేసుకుంటూ, మా అత్తమ్మ గారు ఎన్నిసార్లు పోటీచేసినా గెలవలేదు. కానీ ఆమె మనసులో ఒకే కోరిక— మన గ్రామం బాగుపడాలని, కుటుంబంనుంచి ఎవరైనా ఎన్నికల్లో గెలిచి ప్రజలకు సేవ చేయాలని. ఆ కోరిక నన్నే ముందుకు నడిపించింది. కానీ దురదృష్టవశాత్తు ఆమె ఇక మన మధ్య లేరు. ఆమె ఆఖరి కోరికను నెరవేర్చేందుకు ఈసారి నేను స్వతంత్ర అభ్యర్థిగా మీ ముందుకు వచ్చాను అని భావోద్వేగంతో వెల్లడించారు. ఈ మాటలు గ్రామ ప్రజల్లో చర్చనీయాంశం కావడంతో పాటు, పెద్ద ఎత్తున స్పందన కూడా తెచ్చుకుంటున్నాయి.

## గ్రామాభివృద్దే లక్ష్యం.. శిరీష సంకల్పం

నన్ను గెలిపిస్తే గ్రామానికి అవసరమైన ప్రాథమిక సౌకర్యాల నుంచి గ్రామ సమగ్ర అభివృద్ధి వరకు ప్రతి రంగంలోనూ కృషి చేస్తానని శిరీష ప్రకటించారు.

## ఆమె ప్రాధాన్య లక్ష్యాలు..

గ్రామంలో రహదారుల అభివృద్ధి తాగునీటి సమస్య పరిష్కారం

వీధిదీపాలు, శుభ్రత, డ్రైనేజీ వ్యవస్థ బలోపేతం, మహిళల అభివృద్ధి–స్వయం సహాయ సంఘాలకు మద్దతు

యువతకు ఉపాధి అవకాశాలు, నైపుణ్య శిక్షణ

వృద్ధులకు, పిల్లలకు అవసరమైన సేవలు

రైతులకు ప్రభుత్వ పథకాల పూర్తి ప్రయోజనం అందేలా చర్యలు

పాఠశాలలు, ఆరోగ్య సదుపాయాలపై ప్రత్యేక దృష్టి

గ్రామంలో హక్కులు మాత్రమే కాదు, బాధ్యతలు కూడా అందరివేనన్న భావనతో ప్రజా పాలన పారదర్శకంగా ఉండేలా వ్యవస్థలను రూపొందిస్తానని ఆమె చెబుతున్నారు.

పార్టీలకు అతీతంగా — ప్రజల ఓటుపై నమ్మకం

స్వతంత్ర అభ్యర్థిగా నిలవడం వెనుక ఉన్న సందేశం స్పష్టమైనది. రాజకీయ పార్టీలకు కాదు, గ్రామ ప్రజల నమ్మకానికి ప్రాధాన్యం ఇవ్వాలని శిరీష భావిస్తున్నారు.

"మీ ఓటు నాకు మాత్రమే కాదు, మన గ్రామ భవిష్యత్తుకు" అని చెప్పడంలో ఆమె లక్ష్యం అర్థమవుతోంది.

గ్రామంలో పార్టీ రాజకీయాల కంటే అభివృద్ధిని ప్రాధాన్యంగా చూడాలని కోరుతున్న శిరీష, ఓటును సేవకు పెట్టుబడిగా చూడాలని గ్రామస్తులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## గ్రామ మహిళల్లో విశ్వాసం పెరుగుతోంది

ఒక్క మహిళ సర్పంచ్‌గా ఎదిగితే గ్రామంలో వచ్చే మార్పులు చాలా వేగంగా కనిపిస్తాయని పలువురు మహిళలు భావిస్తున్నారు. అందుకే శిరీష అభ్యర్థిత్వానికి మహిళల్లో మంచి ఆదరణ కనిపిస్తోంది. విద్య, ఆరోగ్యం, శుభ్రత, భద్రత – ఈ నాలుగు రంగాల్లో శిరీష తీసుకువస్తానని చెప్పిన మార్పులపై గ్రామ మహిళలకు నమ్మకం ఏర్పడుతోంది.

## ఎన్నికల వేళ గ్రామంలో వేడి వాతావరణం

డాక్టర్ శిరీష మహేందర్ స్వతంత్ర అభ్యర్థిగా ముందుకు రావడంతో వావిలాల గ్రామ ఎన్నికలు కొత్త మలుపు తిరిగినట్టయ్యింది. ఆమె ప్రచారం, మాటతీరు, సేవాతత్వం, అత్తయ్యపై ఉన్న భావోద్వేగ అనుబంధం— ఇవి అన్నీ ఆమెకు ప్రజల మద్దతును మరింత పెంచుతున్నాయి. గ్రామంలో చిన్న పెద్దా అందరూ ఈసారి మార్పును ఆశిస్తున్నారు. ఆ మార్పుకు నాళ్ళం శిరీషే చిరునామా అవుతారా? అన్న ప్రశ్న ఇప్పుడు గ్రామంలో ప్రతిచోట వినిపిస్తోంది.

# సోలిపూర్‌ను కసితో గ్రామాభివృద్ధి చేస్తాం

**వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్/జి.శ్రీనివాస యాదవ్ జగత్‌పల్లి):**

గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తనను సోలిపూర్ గ్రామ ప్రజలు ఎంపీటీసీగా ఎంతో ప్రేమాభిమానంతో గెలిపించారని గ్రామాభివృద్ధి కోసం తాను కృషి చేస్తుంటే రాజకీయ దురుద్దేశంతో తనపై దాడులు చేస్తూ తనను దిగ్బంధించారని సోలిపూర్ సర్పంచ్ అభ్యర్థి (కత్తెర గుర్తు) తీనేటి సింధూజా రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఆమె సోలిపూర్ గ్రామంలో తన బావ మాజీ సింగిల్ విండో అధ్యక్షులు తీనేటి రవీందర్ రెడ్డి (సోలిపూర్ రవి) సారథ్యంలో పెద్ద ఎత్తున తమ మద్దతుదారులతో కలిసి ఇంటింటి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సోలిపూర్ గ్రామం మండల కేంద్రంగా అయ్యే అవకాశాలపై బిఆర్ఎస్ నాయకులు నీళ్లు చల్లారని తనను సర్పంచ్ గా గెలిపిస్తే ఎమ్మెల్యే మేఘారెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఒప్పించి మండల కేంద్రాన్ని సాధిస్తామని ఆమె ఓటర్లకు హామీ ఇచ్చారు. తాను ప్రస్తుతం వ్యాపారవేత్తగా కొనసాగుతుండడంతో తా ను సంపాదించిన దానిలో కొంత పేద ప్రజలకు ఖర్చు పెడుతున్నట్లు ఆమె తెలిపారు. పేదల ఇంట్లో శుభకా ర్యాలు జరిగితే పుస్తె మెట్టే, ఎవరైనా చనిపోతే 5వేల ఆర్థిక సాయం చేస్తూ వస్తున్నానని అందుకు గ్రామ ప్రజల సంపూర్ణ మద్దతు తనకే ఉందన్నారు. యు వకులు, మహిళల సంపూర్ణ మద్దతుతో తాను భారీ మెజారిటీతో సోలిపూర్ సర్పంచ్ గా విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎమ్మెల్యే మేఘారెడ్డి కోటి రూపాయల వ్యయంతో సీసీ రోడ్లు వేయించారని, ఆరు పడకల ఆసుపత్రి నిర్మించారని, పంచాయతీ భవనం పూర్తి కావచ్చిందని, 50 మందికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించడం జరిగింద న్నారు. తాను సర్పంచ్ గా గెలిస్తే రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు.







# కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి రాచర్ల స్రవంతి విజయభాస్కర్‌రెడ్డి

నేటి ఫోకస్ న్యూస్ : వామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ డిసెంబర్.5

సదాశివపేట మండలంలోని నంది కంది గ్రామంలో టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి రాచర్ల స్రవంతి విజయభాస్కర్ రెడ్డి తరపున ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ప్రభుత్వమని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సర్పంచును



గెలిపించడం ద్వారా మరింతగా గ్రామాభివృద్ధి చేసుకోవచ్చన్నారు. సీసీ డ్రైనేజీ , సిసి రోడ్లు ఇలాంటి సమస్యలైనా కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే నెరవేరుతుందన్నారు. నంది కంది గ్రామంలో నిర్మల జగ్గారెడ్డి ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ రామ్ రెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షులు సిద్ధన్న, కాంగ్రెస్ సీనియర్ నాయకులు చింటూ గౌడ్, సంజీవరావు కాంగ్రెస్ కార్యకర్తలు భారీ ఎత్తున ప్రచారంలో పాల్గొన్నారు.



## కేతిరి లక్ష్మారెడ్డి కీ సన్మానం

నేటి ఫోకస్ న్యూస్ భీమదేవరపల్లి :

భీమదేవరపల్లి మండలం గాంధీనగర్ గ్రామ సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన కేతిరి లక్ష్మారెడ్డి శుక్రవారం హైదరాబాద్‌లో రాష్ట్ర బీసీ సంక్షేమ రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం శుభపరిణామమని మంత్రి లక్ష్మారెడ్డి, గ్రామస్తులను అభినందించారు. గ్రామాభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు అవసరం అని లక్ష్మారెడ్డి అభ్యర్థించగా, మంత్రి సానుకూలంగా స్పందించారు. గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని లక్ష్మారెడ్డి తెలిపారు.



## మాణిక్ ప్రభు రథోత్సవం

నేటి ఫోకస్ న్యూస్
భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్
డిసెంబర్ 5

శ్రీ మాణిక్ ప్రభు మందిరం ఉత్సవాలలో భాగంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు గురు చరిత్ర సప్తాహము సమాప్తము, అనంతరం గోపాల కాల శ్రీ మాణిక్ ప్రభు రథోత్సవం అవబృత స్నానము మహా ప్రసాద వినియోగం నిర్వహించబడింది అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు మహా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు చిదానందం, ఓదెల మాణిక్ రావు, వాదోని చంద్రశేఖర్, విజయకుమార్, సుధాకర్ రెడ్డి, కృష్ణ, మనోహర్, శ్రీధర్, ప్రభు, రఘు, వెంకటేశం, రాములు, ప్రభు, కృష్ణ పంతులు, వైద్యం పవన్,మురళి ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## పెరికెడు గ్రామంలో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి తీగల సాయిలుకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మద్దతు



నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి మచ్చ శ్రావణ్
రాయపర్తి
డిసెంబర్ 05

రాయపర్తి మండలం పెరికెడు గ్రామంలో సర్పంచ్ ఎన్నికల ప్రచారం వేడెక్కుతున్న వేళ, కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తీగల సాయిలు కు మద్దతుగా పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి శనివారం విస్తృత పర్యటన నిర్వహించారు. గ్రామంలో ఇంటింటి ప్రచారం చేస్తూ ప్రజలను ప్రత్యక్షంగా పలకరించిన ఎమ్మెల్యే పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామస్తులను కోరారు గ్రామ సభను ఉద్దేశించి మాట్లాడిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పెరికెడు గ్రామ అభివృద్ధే తమ ప్రాధాన్యత అని, రోడ్లు, తాగునీరు, నీటి పారుదల, విద్యుత్, మహిళల సంక్షేమం వంటి సమస్యల పరిష్కారానికి నిబద్ధతతో పని చేసే అభ్యర్థి తీగల సాయిలు సరైన నాయకుడు అని పేర్కొన్నారు. గ్రామ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే, అందరికీ అందుబాటులో ఉండే నాయకత్వం ఆయనదేనని ఆమె తెలిపారు సాయిలు



గెలిపించడం ద్వారా పెరికెడు గ్రామం అభివృద్ధి బాటలో మరింత ముందుకు సాగుతుందని నొక్కిచెప్పిన ఎమ్మెల్యే గారు, రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో విజయం సాధింపజేయాలని ప్రజలను కోరారు ఈ ప్రచారంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, యువజన సంఘాలు, మహిళా కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు..

## సర్పంచ్ అభ్యర్థి ఒగ్గు శ్రీనివాస్ ఇంటింటా ప్రచారం

నేటి ఫోకస్ న్యూస్ : బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ డిసెంబర్. 5



సదాశివపేట మండలము వెంకటాపూర్ గ్రామంలో ఈరోజు సర్పంచ్ అభ్యర్థి ఒగ్గు శ్రీనివాస్ ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. . ఈ కార్యక్రమంలో 4వ వార్డు. 5వ వార్డ్ 9వ వార్డ్ 10వ వార్డు వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల బీసీ సెల్ అధ్యక్షుడు దుర్గంబోయిని కృష్ణ %జుశ% మండల్ కోఆప్షన్ సభ్యుడు ఖలీల్ , శ్రీనివాస్ రెడ్డి , విట్టల్ గౌడ్ , ప్రేమానందం , గ్రామ అధ్యక్షుడు అశోక్ , చిలువరి వెంకటేశం , నరేందర్, హరికాంత్ , చదువు మల్లేశం , బరూరి శ్రీనివాస్ , మాద్ది కుంట సురేశ్ , దానం కుమార్.,ఒగ్గు శ్రీకాంత్, అల్లిపురం శ్రీనివాస్, మన్నె భూమయ్య మన్నె రాజు , దానం ప్రసాద్ , మహిళా మణులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన MLC DR అంజిరెడ్డి

నేటి ఫోకస్ న్యూస్ : భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ డిసెంబర్ 5



సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం రామచంద్రపురం లక్ష్మి గార్డెన్ లో విలేకరి శ్రీ వివేక్ – లక్ష్మి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన %మీాజ ణతీ%. అంజి రెడ్డి మరియు స్థానిక విలేకరులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి బలపరిచిన అభ్యర్థి పోచారం చంద్రకళ రాములు

నేటి ఫోకస్ న్యూస్ : బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ డిసెంబర్. 5

సంగారెడ్డి జిల్లా కంది మండలం చేర్యాల గ్రామంలో బీజేపీ బలపర్చిన అభ్యర్థిని శ్రీమతి పోచారం చంద్రకళ – రాములు తరుపున ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో %మీాజ ణతీ%. అంజిరెడ్డి గారు. మరియు బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి



అంజిరెడ్డి గారు, బీజేపీ రాష్ట్ర నాయకులు శ్రీ రాజేశ్వర్ రావు దేశ్ పాండే గారు జిల్లా ఉపాధ్యక్షులు వెంకట నరసింహారెడ్డి గారు పోచారం రాములు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి నా లక్ష్యం సర్పంచ్ అభ్యర్థి తులసి సత్యనారాయణ

నేటి ఫోకస్ న్యూస్ : బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ డిసెంబర్ 5

నిజాంపూర్ గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి తులసి సత్యనారాయణ ఇంటికి ప్రచారం నిర్వహించారు.

ప్రచారంలో కాంగ్రెస్ పథకాలను ప్రజలకు వివరిస్తూ భారీ ఎత్తున ర్యాలీగా గ్రామంలో ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి కాంగ్రెస్ మండల నాయకులు కుమ్మరి నర్సింలు, సంజీవరెడ్డి శైలేందర్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్, విష్ణువర్ధన్ రెడ్డి, గోపాల్, అనంతకృష్ణ, లక్ష్మయ్య వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# పసర నాగరం-రాంపూర్ అభివృద్ధి నా లక్ష్యం

**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఒరుగంటి సైదులు డిసెంబర్ 05**

ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం లోని పస్రా గ్రామంలో కల్లెం రవి 11వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థి పసర నాగరం పంచాయతీ పరిధిలోని రాంపూర్ అభివృద్ధి నా ముందున్న ఏకైక లక్ష్యం అని 11వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థి కల్లెం రవి అన్నారు. శుక్రవారం పసర నాగారం రాంపూర్ లో పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రవి మీడియాతో మాట్లాడారు. రాంపూర్ ప్రజానికం ఎంతో ఆశతో ఆశయంతోపసర నాగారం- రాంపూర్ ను ప్రత్యేకించి బొడ్రాయి తో



సహా ప్రత్యేక పంచాయతీ కావాలని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. 11వ వార్డులో పోటీ చేసే అభ్యర్థులు ఎవ్వరూ కూడా 11వ వార్డుకు చెందిన వారు కాదు. అరువుగా వలస వచ్చి 11 వ వార్డులో నామినేషన్ వేసినారు. నేను వార్డులోనే పుట్టి వార్డులోనే పెరిగి వార్డు సమస్యలను గుర్తించిన వాన్ని వెంటనే సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న పాత్రికేయున్ని, కూత వేటు దూరంలో మీకు అందుబాటులో ఉన్నవాన్ని దయచేసి ఆదరించి గెలిపించాలని కోరుతున్నాను నా కలం బలానికి మీ బలం తోడైతే మన వార్డులో ఎలాంటి సమస్య ఉండబోతున్నది జగమెరిగిన సత్యం అన్నారు.



# మద్దికుంటలో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి ప్రచారం

**నేటి ఫోకస్ న్యూస్ : భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ డిసెంబర్ 5**

సదాశివపేట మండలంలోని మద్దికుంట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి దేవ్లా ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి దేవ్లా మాట్లాడుతూ గ్రామంలోని రోడ్లు, డ్రైనేజీ సమస్యలని తీరుస్తానని, జగ్గారెడ్డి మరియు నిర్మల రెడ్డి ద్వారా నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మమత వెంకటరెడ్డి, మండల ఉపాధ్యక్షులు దస్తూరి విట్టల్, అజిమగ్గం కోలుకుంద వెంకటరెడ్డి , మంతూరి కృష్ణ, రాజు, వీరన్న స్వామి, ఇబ్రహీం, సూరజ్, నరేష్, నాగేష్ కాంగ్రెస్ కార్యకర్తలు భారీగా ప్రచారంలో పాల్గొనడం జరిగింది.

## టిఆర్ఎస్ అభ్యర్థి కుందెన కమలమ్మ

**నేటి ఫోకస్ న్యూస్ : భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ డిసెంబర్ 5**



సదాశివపేట మండలంలోని నందికంది గ్రామములో సర్పంచు ఎన్నికల్లో బాగంగా శుక్రవారం బి ఆర్ ఎస్ బలపరచిన కుందెన రాజు తల్లి కుందెన కమలమ్మ తరపున ఇంటింటి ప్రచారం నిర్వహించిన సంగారెడ్డి శాసన సభ్యుదు చింతాప్రభకర్.ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ నంది కంది గ్రామ సర్పంచ్ గా కుందెన కమలమ్మ బారి మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ ఇంటింటి ప్రచారములో మాజీ ఎంపీటీసీలు పేట జయశ్రీ శ్రీనివాస్.సునీత సుధాకర్.మండల పార్టీ అధ్యక్షుడు పెద్దగొల్ల ఆంజనేయులు. వెల్టూరు మాజీ సర్పంచ్ పబ్బతి లక్ష్మారెడ్డి.నాయకులు వర్కల రాజు.రాజేందర్.కాంత రావు.వీరేశం.పాండ్ పాల్గొన్నారు.

## వి ఎస్ లక్షిపురం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సురుగు సుజాత వెంకన్న గెలుపు వైపు ప్రయాణం

**సుజాత వెంకన్నకే గ్రామస్తుల మద్దతు**

**నేటి ఫోకస్ న్యూస్ : మహబూబాబాద్ డిసెంబర్ 4**

వివస్ లక్ష్మిపురం గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి సురుగు సుజాత వెంకన్న గ్రామంలో ఇంటింటా ప్రచారం జోరుగా నిర్వహించారు ఈ నేపథ్యంలో గ్రామస్తులు వీరికి భారీ మద్దతు పలుకుతూ దీవెనలు ఇస్తున్నారు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ బ్యాట్ గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించగలరని గ్రామస్తులను కోరారు వివస్ లక్ష్మీపురం అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమన్నారు వివస్ లక్ష్మీపురం గ్రామస్తులకు మేము అండగా ఉంటాము గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యమని గసురుగు సుజాత వెంకన్న అన్నారు గ్రామంలో ప్రతి ఇంటికి ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమాలు అందే విధంగా అభివృద్ధి కార్యక్రమాలు జరిగే విధంగా గ్రామం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని వారు గ్రామ-స్తులతో అన్నారు ఒక్కసారి అవకాశం ఇచ్చి బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించగలరని గ్రామస్తులను కోరారు

# కారు జోరు కాంగ్రెస్ బేజారు సర్పంచ్ అభ్యర్థి మన్నె సుధాకర్

**నేటి ఫోకస్ న్యూస్ : భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ డిసెంబర్ 5**

మర్పల్లి కో%శీ%షేట్ పల్లి గ్రామంలో మహిళలు ప్రచార కార్యక్రమంలో భారీగా పాల్గొంటున్నట్లు తెలిపారు మహిళలతో ఇంటింటా ప్రచార కార్యక్రమంలో పాల్గొని బిఆర్ఎస్ పార్టీ ప్రజల పార్టీ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మన్నె సుధాకర్ గడపగడపకు మహిళలతో ప్రచార కార్యక్రమం నిర్వహించారు పార్టీ అభ్యర్థి సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న కల ప్రజలు నెరవేరుస్తారని బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మన్నె సుధాకర్ తెలిపారు రాబోయే వికారాబాద్ శాసనసభ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగడం కాయం



రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వం అని గ్రామ పార్టీ అధ్యక్షుడు వీరేశం తెలిపారు అందరూ కలిసి ఒక్కసారి అవకాశం కల్పించి భారీ మెజార్టీతో గెలిపించాలని తెలిపారు .




# వెంకటాపురంలో బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఒరుగంటి సైదులు డిసెంబర్ 05**

మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు వంగ సమ్మన్న,బానోత్ హేమ్లా,సోమ్లా, బానోత్ రవిలు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మొగుళ్ళ లింగన్న గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలోనే అన్ని వర్గాల ప్రజలకు అన్ని విధాలుగా న్యాయం జరుగుతుందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి దరావత్ విజయ-రవి,గ్రామ నాయకులు, గ్రామ యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ ప్రజలు ఆశీర్వదిస్తే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తాం



**తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఒరుగంటి సైదులు డిసెంబర్ 05**

కంటయపాలెం గ్రామ ప్రజలు ఆశీర్వదిస్తే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మోకాటి సుజాత వెంకన్న అన్నారు. కంటయపాలెం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా టిపిసిసి ఉపాధ్యక్షురాలు,కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి,పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డిలు మోకాటి సుజాత వెంకన్నను బలపరచడంతో శు క్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికల్లో గ్రామ ప్రజలు ఆశీర్వదిస్తే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. తనను గెలిపిస్తే గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానన్నారు. గ్రామంలో ఎవరికి ఆపద వచ్చినా కష్టం వచ్చినా ఆదుకుంటానన్నారు. ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డిల సహకారంతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నాలం ఉపేందర్,మందపురి కుమారస్వామి, ఎనగందుల శ్రీనివాస్, గోనే ప్రవీణ్,బానోత్ నరసింహ నాయక్,సాయిలు, ఇదునూరి యాకయ్య, మార్క వెంకన్న,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.